**3.4.1: Outcomes of Extension activities in the neighborhood community in terms of impact and sensitizing the students to social issues for their holistic development during the last five years.**

**Extension activities are carried out in neighborhood villages**

The college has focused on social justice and empowers students from underprivileged and vulnerable sections of society in nearby villages. In the college, such students from the vulnerable strata of society have been identified, and the NSS Special Camp has been conducted in the neighbourhood community for holistic development. "Blood Grouping" has been conducted for donating the blood to the needy. Such an effort has brought the laurels of the blood bank of Govt. Area Hospital, Kadiri, Rural Development Trust, Battala Palli, and Sri Sathya Sai Super Specialties Hospital, Puttaparthi, to the college, as the blood donation has been made many times to the needy of those hospitals. A social survey has also been done by the students of the college in the adjacent villages of Yerraguntla Palli, SC Colony, Kummarolla Palli, and Saidapuram, and it is to be submitted to the state government and local municipality for proper implementation of the government schemes. It may result in the development of those backward areas. Through such activities, the aim of the institution is to inculcate a sense of social responsibility among the students and sensitise them to social issues.

In order to expose the students to community and social services, the college has initiated many extension activities at neighbourhood villages, such as safety measures during the COVID-19 period, health and hygiene, gender sensitization, communal harmony in the sensitive areas, child labour-related issues, human trafficking of girls, harvesting rainwater, environmental consciousness programmes, voter day (SVEEP), AIDS day, an awareness programme on child marriages, anti drug addiction, malnutrition, adult literacy programmes, etc. The college has also distributed medicine kits, essential commodities, cooked food, vegetables, masks, road safety

measures by following the traffic rules, blood grouping and donation camps, and other such issues that demanded awareness among the people. All these activities are carried out in the form of special camps, distribution of pamphlets, rallies, street plays, processions, webinars, and enlightening discourses arranged by the experts in the concerned field. All these sensitization programmes have made the students more aware and responsible by providing them with a holistic personality for resolving social issues. Thus, the 'spirit of service motif' is gradually ingrained in the young minds of the students.

The NSS volunteers and programme officers are actively engaged in constructive and productive programmes involving students in various awareness programmes such as e-banking, cashless transactions and digital payments, water harvesting, water conservation, digital literacy, awareness on state and central government schemes, Swach Bharath, Ujjwala Yojana, Jal Sakthi Abhiyan Yojana, Jan Dhan Yojana, Pradan Mantri Jeevan Bhima Yojana, Beti-Bachao Beti Padao, Ek Bharath and Shreesta Bharath, Awareness on Superstitions, Renewable Energy, Mock Parliament, Communication Skills, Leadership Qualities among the Volunteers, All Vardanthi's and Jayanthi's of National Leaders, Orientation to the NSS Volunteers, NSS Enrollment, Clean and Green, Plantation, Women Empowerment, Gender Equality, Communal Harmony, Creation of Community Assets, Job Opportunities, Plastic Free Society, Relief Work, Disaster Management, Environmental Protection, Painting, Rangavalli, Literacy Programme, Azadi-ka Amrit- Mahostav. Thus, sensitisation activities are conducted to bring the change.


మన కదిరి

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

అంగన్‌వాడీ కేంద్రంలో యోగాపై అవగాహన కల్పిస్తున్న సీడీపీఓ షాజిదాబేగం

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పార్థసారథి

యోగా సాధన చేస్తున్న విద్యార్థులు

**SAKSHI, 22ND JUNE, 2018**

# ఎయిడ్స్ మహమ్మారిని పారదోలుదాం

కదిరి, డిసెంబర్ 1: ప్రపంచంలో ఎయిడ్స్ అనే మహమ్మారి లేకుండా పారదోలుదామని వక్తలు పిలుపునిచ్చారు. శనివారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులు ప్రదర్శన నిర్వహించారు. ఎస్‌టీఎస్‌ఎన్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు నాయుడు అధ్యక్షతన ఎయిడ్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఎయిడ్స్ అనేది హెచ్ఐవీ వైరస్ ద్వారా వ్యాపిస్తుందని, స్త్రీ, పురుష లైంగిక సంబంధాలు, సిరంజులు, రక్తమార్పిడి ద్వారా కూడా వ్యాపిస్తుందన్నారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ఈఓ రాజ్‌మహమ్మద్, అధ్యాపకులు శ్రీనివాసులు, మోహన్‌బాబు, ఆదినారాయణ, చంద్రమోహన్‌రెడ్డి, చిట్టెమ్మ, రాబియాబేగం పాల్గొన్నారు. ఇదే సందర్భంలో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినులు ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా పట్టణంలో ప్రదర్శన నిర్వహించి, ఎయిడ్స్‌పై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి నినాదాలు చేశారు. అంతేకాకుండా రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో కోనేరు వద్ద వున్న ఆకాష్ ఫంక్షన్ హాల్‌లో ఎయిడ్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పట్టణ సీఐ గోరంట్ల మాధవ్ పాల్గొన్నారు. ఎయిడ్స్ వ్యాధితో బాధపడుతున్న చిన్నపిల్లలకు ప్రొటీన్ పౌడర్, మల్టీ విటమిన్ సిరప్, వ్యాధి నిరోధక శక్తిని పెంచే పౌడర్లు సీఐ అందజేశారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు శివశంకర్, ప్రధాన కార్యదర్శి డా. సీవీ మదన్‌కుమార్, కోశాధికారి నితిన్, వాల్మీకి పాఠశాల డైరెక్టర్ అనిల్‌కుమార్ రెడ్డి, హర్ష, మట్టా రాజీవ్, పృద్వీ, అభినయ్, డా. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

**కదిరి రూరల్‌లో....**

**కదిరి రూరల్ :** ఎయిడ్స్ అంటువ్యాధి కాదని, అంటించుకునే వ్యాధి అని వక్తలు పేర్కొన్నారు. శనివారం కదిరి రూరల్ పరిధిలోని కాళసముద్రం సమీపంలో వున్న ఏపీఎస్‌డబ్ల్యూఆర్ జూనియర్ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో విద్యార్థులతో ఎయిడ్స్‌పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఎయిడ్స్ మహమ్మారి ప్రాణాంతకమని, ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలన్నారు. ఎయిడ్స్ మహమ్మారిని పారదోలేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. ఎయిడ్స్ బారిన పడి ఇప్పటికే ఎన్నో కుటుంబాలు నాశనమయ్యాయని, ఎయిడ్స్ వ్యాధి సోకకుండా జాగ్రత్తలు పాటించి విలువైన ప్రాణాలను కాపాడుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కృపాకరన్, ఎన్ ఎస్ ఎస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

**ముదిగుబ్బ లో.....**

**ముదిగుబ్బ :** ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ముదిగుబ్బలో జాతీయ రహదారిపై బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు, పీహెచ్‌సీ సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ వీధుల్లో తిరుగుతూ ఎయిడ్స్‌పై ప్రజల్లో అవగాహన కల్పించారు. కార్యక్రమం ఐసీటీసీ కౌన్సిలర్ వెంకటనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించగా, వైద్యాధికారులు డా. జీవన్, డా. తేజశ్రీ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు యస్. సునీత, ఉపాధ్యాయులు చిదంబర్‌రెడ్డి, హరిప్రసాద్, పీహెచ్ సీ సూపర్‌వైజర్లు ఆంజినేయులు, సుబ్రహ్మణ్యం, జైతున్‌బీ, జగదీష్, చిన్నబాల, ముంతాజ్‌బేగం, శ్రీకాంత్, సిబ్బంది, ఆశ వర్కర్లు, ఆరోగ్య కార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, శక్తిమైత్రి మహిళ సంఘం సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**ఓబుళదేవరచెరువులో....**

**ఓబుళదేవరచెరువు :** ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా శనివారం డా. ఆదిమూర్తి ఆధ్వర్యంలో స్థానిక పీహెచ్‌సీ నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రక్తదానం చేయండి..హెచ్ఐవీని నివారించండి, ఎయిడ్స్ వ్యాధిని దూరం పెడదాం.. వ్యాధిగ్రస్తులను ఆదరిద్దాం అంటూ నినాదాలు చేశారు. అనంతరం అంబేద్కర్ సర్కిల్‌లో మానవహారంగా ఏర్పడి ఎయిడ్స్ వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ జయచంద్ర, ఎంపీహెచ్ ఈఓ దేవ్లా నాయక్, సూపర్‌వైజర్లు రసూల్, ఏఎన్‌ఎం ఇందిరమ్మ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

**నల్లమాడలో...**

**నల్లమాడ :** విచ్చలవిడి శృంగారానికి బానిసల వ్వద్దు.. ఎయిడ్స్ పట్ల అప్రమత్తంగా వుండాలంటూ నల్లమాడలోని సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది శనివారం గ్రామంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎయిడ్స్ బారిన పడే విధానాలు, వ్యాధిగ్రస్థులకు ఏ విధంగా, ఎక్కడెక్కడ వైద్య చికిత్సలు నిర్వహిస్తారో ఎయిడ్స్ కౌన్సిలర్ రాజేశ్ వివరించారు.

**తనకల్లులో...**

**తనకల్లు :** ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా వైద్య శాఖ, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తల ఆధ్వర్యంలో ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించి, మానవహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కొక్కంటి వైద్యులు వెంకటరమణ, సూపర్‌వైజర్లు, ఆశ, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

**నల్లచెరువులో....**

**నల్లచెరువు :** ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఎయిడ్స్ మహమ్మారిని దూరం పెడదాం, వ్యాధిగ్రస్తులను ఆదరిద్దాం అంటూ నినాదాలు చేసారు. అనంతరం జాతీయ రహదారిపై మానవహారం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో వైద్యాధికారులు నాగార్జునరెడ్డి, గణేనాయక్, ఆశ కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

**గాండ్లపెంటలో....**

**గాండ్లపెంట :** ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా శనివారం ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఆరోగ్య సిబ్బంది స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నుండి పురవీధుల్లో ర్యాలీ నిర్వహించి, ఎయిడ్స్‌పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ, ఆరోగ్య, ఆశ సిబ్బంది పాల్గొన్నారు.

**ఆత్మకూరులో....**

**ఆత్మకూరు :** ఆత్మకూరు మండల కేంద్రంలో శనివారం అంతర్జాతీయ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. యువతా మేలుకో ఎయిడ్స్ గురించి తెలుసుకో అను నినాదంతో ఆరోగ్య కేంద్రం నుంచి యాలేరు రోడ్ సర్కిల్ వరకు ర్యాలీ చేసి మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డా.నారాయణస్వామి, డా.వెంకటేష్ ,డా.రాజేంద్ర, ఎంపీహెచ్ ఈఓలు నాగేశ్వరయ్య, ధనలక్ష్మి, పిహెచ్ఎన్ హేమలత, కేజీబీవీ పాఠశాల విద్యార్థినులు, జూనియర్ కళాశాల విద్యారులు పాలొనారు.



కదిరిలో ర్యాలీ నిర్వహిస్తున్న డిగ్రీ కళాశాల విద్యార్థులు


నల్లమాడలో ఎయిడ్స్ ర్యాలీ నిర్వహిస్తున్న ప్రభుత్వాసుపత్రి సిబ్బంది


ముదిగుబ్బ లో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం


కాళసముద్రం పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

4 ఆదివారం 2 డిసెంబరు 2018

## కదిరి

### 4న రజకుల సదస్సు

### ఫసల్ బీమాపై రైతులకు అవగాహన



కదిరి: మాట్లాడుతున్న వైద్యుడు మధుసూదన్



మాట్లాడుతున్న సీఐ గోరంట్లమాధవ్



డిగ్రీకళాశాలలో విద్యార్థులు, అధ్యాపకులు



ప్రతిజ్ఞ చేస్తున్న వైద్య, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు

### భావితరాలకు ఆదర్శంగా

# మహమ్మారికి దూరమవుదాం



కదిరి : అవగాహన ప్రదర్శన

ENADU 01-01-2019

# రోడ్డు భద్రతపై అవగాహన

కదిరి అర్బన్: స్థానిక ఎస్టీఎస్ఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం 'రోడ్డు భద్రత – ట్రాఫిక్ నియమాలు' అనే అంశంపై రోటరీక్లబ్ ఆధ్వర్యంలో అవగాహన సమావేశం నిర్వహించారు. రోటర్లీక్లబ్ అధ్యక్షుడు శివశంకర్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ స్మిత, రోడ్ సేఫ్టీ కమిటీ సభ్యుడు శంకర్ హాజరై మాట్లాడారు. హెల్మెట్ ధరించి ప్రయాణం చేయడం ప్రతి ఒక్కరూ అలవాటు చేసుకోవాలన్నారు. రోడ్డు భద్రతా నిబంధనలు పాటిస్తే 99 శాతం ప్రమాదాలు దరిచేర వని చెప్పారు. ప్రమాదానికి గురైతే కుటుంబం మొత్తం నష్టపోతుంద న్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రాజ్‌మహ్మద్, శివశంకర్, శ్రీనివాసులు, మోహన్‌బాబు, నిఖిత, సుందర్‌మోహన్ తదితరులు పాల్గొన్నారు.

SAKSHI, 26-02-2019



మాట్లాడుతున్న రోటరీక్లబ్ అధ్యక్షుడు

# నిబంధనలతోనే ప్రమాదాల నివారణ

**కదిరి, న్యూస్‌టుడే:** రహదారి నిబంధనలను పాటించి ప్రమాదాలను నివారించుకోవచ్చని రోటరీక్లబ్ అధ్యక్షుడు శివశంకర్ అన్నారు. ఎస్టీఎస్ఎన్ ప్రభుత్వ డిగ్రీకళాశాలలో జాతీయ సేవాపథకం ఆధ్వర్యంలో రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్కరూ రోడ్డునిబంధనలను విధిగా పాటించాలన్నారు. లేదంటే ప్రమాదాలను కోరి తెచ్చుకోవాల్సి వస్తుందన్నారు. రోడ్డు భద్రత కమిటీ సభ్యుడు శంకర్ మాట్లాడుతూ ద్విచక్రవాహదారులు తప్పనిసరిగా శిరస్త్రాణం ధరించాలని సూచించారు. చోదకులకు రోడ్డుపై ఏకాగ్రత, దూరదృష్టి అవసరమన్నారు. దిక్కులు చూడటం, దగ్గర చూడటంతో ఎదురయ్యే ప్రమాదాన్ని పసిగట్టలేమన్నారు. చివరలో గమనించినా తప్పించుకునే అవకాశాన్ని కోల్పోతామన్నారు. ప్రిన్సిపల్ స్మిత మాట్లాడుతూ సురక్షిత ప్రమాణంతో గమ్యం చేరుకోవచ్చన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రాజ్‌మహమ్మద్, అధ్యాపకులు శ్రీనివాసులు, మోహన్‌బాబు, నిఖిత, సుందరమోహన్‌రెడ్డి, చిట్టెమ్మ, మదన్‌కుమార్ పాల్గొన్నారు.

ENADU, 26-02-2019

# మంచి నాయకుడితోనే సమాజాభివృద్ధి



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీఓ అజయ్‌కుమార్

- ఓటరు నమోదుపై
  అవగాహనలో ఆర్డీఓ అజయ్‌కుమార్

కదిరి అర్బన్: ఎన్నికల్లో మంచి నాయకుడిని ఎన్నుకున్నప్పుడే సమాజం అభివృద్ధి పథంలో పయనించగలదని ఆర్డీఓ అజయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక ఎస్వీ ఎస్ఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఓటరు నమోదుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆర్డీఓతోపాటు డీఎస్పీ శ్రీనివాసులు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ఓటు హక్కును ప్రతి పౌరుడు వినియోగించుకోవాలన్నారు. మనం ఎన్నుకునేవారు మంచి నాయకుడై ఉండాలన్నారు. ప్రలోభాలకు గురై ఓటు వేస్తే అది మన జీవితాలకు చేటు తెస్తుందన్నారు. ఓటు అనేది ఒక సామాజిక బాధ్యతని చెప్పారు. ఓటరు నమోదు ప్రక్రియపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. 23, 24 తేదీల్లో పోలింగ్ బూత్‌ల వద్ద బూత్‌లెవల్ ఆఫీసర్లు కొత్త ఓటర్ల నమోదు కార్యక్రమం చేపడతారని చెప్పారు. ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలన్నారు. అనంతరం ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ స్మిత, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రాజ్‌మహ్మద్, నోడల్ ఆఫీసర్ సత్యనారాయణ, సీఐ ఇస్మాయిల్, ఏఓ శ్రీహరినాయక్ తోపాటు పలువురు పాల్గొన్నారు.

SAKSHI 22-02-2019

# చైతన్యమే మహిళల రక్షణ కవచం




మాట్లాడుతున్న ఆర్డీవో



హాజరైన అధికారులు, అంగన్‌వాడీ కార్యకర్తలు

**ఎన్జీఓకాలనీ, (కదిరి), న్యూస్‌టుడే:** మహిళలు సమాజం అవగాహనతో పొందే చైతన్యమే రక్షణ కవచమవుతుందని ఆర్డీవో రామ్మోహన్ తెలిపారు. ఎస్వీఎస్ఎన్ ప్రభుత్వ డిగ్రీకళాశాల మైదానంలో శుక్రవారం ఐసీడీసీ ఆధ్వర్యంలో మహిళలు, పిల్లలపై చోటుచేసుకున్న హింసపై చేపట్టిన 16 రోజుల కార్యక్రమంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు పర్వీన్‌బాను మాట్లాడారు. సమాజంలో మహిళలను చులకన భావంతో చూస్తున్నారన్నారు. తద్వారా ఇంటా, బయటా హింసకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళల కోసం ప్రత్యేక కార్యక్రమాలు, చట్టాలను ప్రభుత్వం రూపొందించినా తగిన చైతన్యం కొరవటం వల్లే వినియోగించుకోలేకున్నట్లు పేర్కొన్నారు. అవిద్యావంతులు అవగాహన లోపంతో ఉపాధి పేరుతో మోసపోతున్నట్లు పేర్కొన్నారు. అందుకే మహిళలు అప్రమత్తంగా ఉండాలన్నారు. తెలియని వారిని సంప్రదించటం, నమ్మి ఎలాంటి పనులు చేయకూడదని వివరించారు. డీఎస్పీ శ్రీలక్ష్మి మాట్లాడుతూ సమాజంలో మేకవన్నె మృగాలు అమాయకులైన మహిళల వంచనకు సిద్ధంగా ఉంటారన్నారు. అలాంటి వారిపట్ల జాగ్రత్తగా వ్యవరించాల్సి ఉందన్నారు. విద్యార్థినిలు, యువతులు, మహిళలకు ఎదురయ్యే సంఘటనలపై ఆలస్యం చేయకుండా బహిర్గతం చేయాలన్నారు. రహస్యంగా పోలీసులకు సమాచారం అందిస్తే తగిన చర్యలతో ప్రమాదం నుంచి కాపాడతామన్నారు. ఆడబిడ్డకు జన్మనిచ్చిన ఓ మానవమృగం ఇటీవల కదిరిలో భయపెట్టి వాంఛ తీర్చుకున్న సంఘటన అందిరికీ తెలిసిందేన్నారు. అదే మొదటి ప్రయత్నంలోనే బహిర్గతం చేయటమేగాక పోలీసులకు సమాచారం అందించి ఉంటే ఘోరం జరిగి ఉండేది కాదన్నారు. అందుకే ఆడపిల్లలు అప్రమత్తంగా ఉంటూ జీవితాన్ని అందంగా మలుచుకోవాలన్నారు. ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ చిన్మయిదేవి, రెడ్స్ సంస్థ అధ్యక్షురాలు భానూజ మాట్లాడుతూ చాలామంది మహిళల జీవితాల్లో చోటుచేసుకుంటున్న సంఘటనలకు కారణం కేవలం అవిద్య, పేదరికం, ఆర్థికలేమి వంటి బలహీనతలేనన్నారు. అందుకే ప్రతి ఒక్కరూ విద్యావంతులుగా ఎదగాల్సిన అవసరం ఉందన్నారు. అంతేగాకుండా కౌమారంలో ఆకర్షణకు, యుక్తవయసులో స్త్రోమతకు మించిన ఫ్యాషన్ మోజుకు దూరంగా ఉండాలన్నారు. లేదంటే ఉచ్చులో ఇరుక్కుని బతుకు అంధకారమయ్యే ప్రమాదం ఉందన్నారు. అపరిచిత వ్యక్తుల తీయని మాటలకు ప్రలోభ పడొద్దని హెచ్చరించారు. ప్రమాదాలకు గురయినప్పుడు అత్యసర సేవలతో రక్షణ పొందాలంటే ఏయే ఫోన్‌నంబర్ల ద్వారా రక్షణ పొందొచ్చో వివరించారు. బాధిత మహిళలకు ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలను సమర్థంగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. సమావేశంలో కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసనాయుడు, ఎంపీడీవో ఆదినారాయణ, ఎంఈవో చెన్నకృష్ణ, సీడీపీవోలు నీలవేణి, షాజిదాబేగం, అంగన్‌వాడీ కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

Enadu 7-12-2018

వాటర్ షెడ్డు కమిటీ ఛైర్మన్లు పాల్గొన్నారు.

# రక్తదానం..ప్రాణదానం

**కదిరి:** ఎస్టీఎస్ఎన్ ప్రభుత్వ డిగ్రీకళాశాల జాతీయ సేవా పథకం వలంటీర్లు గురువారం రక్తదానం చేశారు. కదిరి ప్రాంతీయ ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఇందులో 40మంది వలంటీర్లు పాల్గొని రక్తదానం చేశారు. రక్తదానానికి ఎంతో ప్రాధాన్యం ఉందన్నారు. రక్తం ఇచ్చినంత మాత్రాన నష్టపోయేది ఏమీ ఉండదని వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ స్మిత తెలిపారు. అయితే మన రక్తం ఇతరులకు ఆపదలో ఉపయోగిస్తే మన వల్ల ఒకరి ప్రాణం నిలబడినట్టవుతుందని పేర్కొన్నారు. అలా ప్రాణదాతలు అవుతామన్నారు. అంతకంటే మనిషికి జీవితంలో ఆనందం మరొకటి ఉండదన్నారు. వలంటీర్లు సేవా కార్యక్రమాలు చేపట్టడంతో పాటు అవగాహన కల్పించాలన్నారు. మనం చేసే మంచి పనులు ఇతరులు అనుసరించేలా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు రాజ్‌మహమ్మద్, శ్రీదేవి, ఆసుపత్రి సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



రక్తం ఇస్తున్న ఎన్ఎస్ఎస్ వలంటీరు

ENADU 26-2-2019

# విద్యతోనే అన్ని రంగాల అభివృద్ధి

**కదిరి, న్యూస్‌టుడే:** ప్రజలు విద్యావంతులు అయినప్పుడే సమాజం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధ్యమని డిగ్రీకళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ స్మిత తెలిపారు. డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం వలంటీర్లతో అందరూ చదవాలంటూ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సీ కాలనీకి ప్రదర్శనగా వెళ్లి ప్రతి ఇంట్లో వారిని కలిశారు. విద్యతో ఉద్యోగమే కాకుండా సమాజంలో గౌరవం, గుర్తింపు లభిస్తాయన్నారు. ఇతరుల చేతిలో మోసపోకుండా మనల్ని మనం కాపాడుకోవచ్చని వివరించారు. బడి ఈడు పిల్లలను విధిగా బడికి పంపాలని సూచించారు. పాఠశాల విద్యతోనే సరిపెట్టకుండా కళాశాల స్థాయికి పంపితే దేన్నికైనా అర్హత ఉంటుందన్న విషయాన్ని గమనించాలన్నారు. చదువుకునే పిల్లలకు ఉపకారవేతనాలు, రిజర్వేషన్లు కూడా ఉంటాయని పేర్కొన్నారు. మూఢనమ్మకాలకు పోకుండా బాగా చదివించాలన్నారు. బాల్య వివాహాలతో భవిష్యత్తు నాశనం అవుతుందనే విషాయన్ని తెలుసుకోవాలన్నారు. చదువుతో పాటు పరిసరాల శుభ్రత పాటించాలన్నారు. ప్రతి ఇంటిముందు ఒక మొక్కను నాటుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో జాతీయ సేవా పథకం ప్రోగ్రామ్ ఆఫీసర్ రాజ్‌మహమ్మద్, శ్రీదేవి, విద్యార్థులు పాల్గొన్నారు.




ఎన్ఎస్ఎస్ అవగాహన ప్రదర్శన

**ENADU 22-04-2019**

# విద్యతోనే సమాజంలో గుర్తింపు

**కదిరిఅర్బన్, ఏప్రిల్ 22 :** విద్యతోనే సమాజంలో గుర్తింపు లభిస్తుందని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ డైరెక్టర్ రాజ్‌మహ్మద్ అన్నారు. సోమవారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వలంటీర్లతో సైదాపురం ఎస్సీ కాలనీలో ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి చదువుపై ఉన్న ఆవశ్యకతను వివరించారు. పర్యావరణ ప్రాధాన్యత, పచ్చదనం పరిశుభ్రత గురించి అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు వల్ల జరిగే అనర్థాలను స్థానికులకు వివరించారు. విద్యాభివృద్ధికి ప్రభుత్వం ఎంతో ఖర్చు చేస్తోందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలను వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ స్మిత, డాక్టర్ శ్రీదేవీ, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.




ర్యాలీ చేస్తున్న ఎన్ఎస్ఎస్ వలంటీర్లు

# కదిరి

## అంగన్‌వాడీ కేంద్రాల్లో సామాజిక తనిఖీ

## కర్ణాటక మద్యం విక్రేత అరెస్టు


కదిరి: యోగాచేస్తున్న ఆర్డీవో, ఇతర అధికారులు


కదిరి: బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థుల


తలుపుల : యోగా పోటీ


కదిరి: ఆసనాలు వేస్తున్న విద్యార్థులు


యోగాసనాలలో శాస్త్రవేత్తలు

# మానసిక వికాసానికి దివ్యౌషధం యోగా...


కటారుపల్లి కస్తూర్బా బాలికల విన్యాసం

వ్యవసాయ పరిశోధనాస్థానంలో..


ఎన్పీకుంటలో అధికారులు


కదిరి: యోగా పుస్తకాల పంపిణీ


హరీష్ పాఠశాలలో..


కాళసముద్రంలో..

ENADU 22-6-2019

# వృత్తి నైపుణ్యాలపై శిక్షణ

**కదిరి, న్యూస్‌టుడే:** వృత్తి నైపుణ్యాలతో ఉపాధి మార్గం పొందవచ్చని ప్రిన్సిపల్ డాక్టర్ స్మిత తెలిపారు. గృహాలంకరణ వస్తువుల తయారీపై మంగళవారం ప్రభుత్వ డిగ్రీకళాశాలలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యతో పాటు వృత్తి నైపుణ్యాలను నేర్చుకుంటే విద్యార్థులకు భవిష్యత్తులో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. స్వయం ఉపాధి పెంపొందించుకోవటానికి నైపుణ్యాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. గృహాలంకరణ వస్తువుల తయారీపై ఇంటీరియర్ డిజైన్స్, డెకరేషన్స్ అనే అంశంపై శిక్షణ ఇప్పించారు. ప్రైవేటు నిపుణులు తయారు విధానాన్ని వివరించారు. ప్లాస్టిక్ పేపర్లతో గృహ అవసరాలకు ఉపయోగపడే ఎన్నో రకాల పూలు, హారాలు, బంతులు, అల్లికలు తదితర వస్తువులను చేసి చూపించారు. ఇంటిని అందంగా తీర్చిదిద్దుకునేందుకు పలు అంశాలు తెలిపారు. అనంతరం డిజైన్లకు సంబంధించిన పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జాతీయ సేవాపథకం అధికారి రాజ్‌మహమ్మద్, శ్రీదేవి, అధ్యాపకులు అరవిందరెడ్డి, కుసుమాబేగం, రబియా, లీలావర్ధిని, మోహన్‌బాబు, శ్రీనివాసులు, చిట్టెమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.



**శిక్షణ ఇస్తున్న నిపుణులు**

Eenadu epaper

ENADU 3-7-2019

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**కదిరిటౌన్, ఆగస్టు 21(ప్రభన్యూస్):** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని ఎస్టీఎస్ఎన్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ స్మిత పేర్కొన్నారు. బుధవారం ప్రభుత్వ డిగ్రీకళాశాలలో జాతీయ సేవాపథకం ఆధ్వర్యంలో వనంమనం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా పర్యావరణ ఏఈ లోకేశ్వర్‌రెడ్డి, ఏఈ రవీంద్రనాయక్, సుదర్శన్,ఎన్ఎస్ఎస్ పిఓ డాక్టర్ విరాజ్, మహమ్మద్, స్వచ్ఛ కోఆర్డినేటర్ వీరమారుతిలు పాల్గొన్నారు. ఎన్ఎస్ఎస్ విద్యార్థులనుద్దేశించి వారు మాట్లాడుతూ పచ్చదనం, పరిశుభ్రత గురించి విద్యార్థులకు వివరించారు. ప్రతి విద్యార్థి మొక్కలు నాటి పచ్చదనం పెంపొందించాలన్నారు. దేశాభివృద్ధికి యువత పాటుపడాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సీనియర్ అధ్యాపకులు డాక్టర్ మోహన్‌బాబు, డాక్టర్ ఆదినారాయణ, జెవి రమణ, చిట్టెమ్మ, నరేష్‌రెడ్డి, రజియాబేగం, దిల్‌దార్, ఆదినారాయణ, సుందర మోహన్ రెడ్డిలు పాల్గొన్నారు.



**మొక్కలు నాటుతున్న ప్రిన్సిపాల్ డాక్టర్ స్మిత**

ANDHRA PRABHA 22-8-2019

Azadi ka amrith mahothsav Rally – 08.08.2022














Staff and students creating awareness patriotism

Staff involved in lions club activity – 22.09.2022




## AIDS Awareness Rally - 01.12.2022 FN






Environmental Awareness Campaign - 27.03.2023





National De-worming Day – 10.08.2023




SUGAVASI SMITHA

Digitally signed by SUGAVASI SMITHA
Date: 2024.01.31 17:00:15 +05'30'